
# ఆత్మవత్సర్వభూతాని

రామకృష్ణ భరద్వాజ



చేతికందిన పాయసంకంటే అందుకోందని ఆశించే ద్రాక్షారసం మీదే అభిలాష ఎక్కువగా ఉంటుంది. అందిన అరటిపండు కంటె అందీ అందని యాపిల్‌పండుపైనే మోజు మిక్కుటం. చేతికందిన పాయసాన్ని రుచిచూడనీయదు ద్రాక్షాసవం మీది లాలస. అందిన అరటి పండుకూ, పదునైన మునిపంటికీ అడ్డు రాయిలా నిలుస్తుంది యాపిల్‌పండు మోహం.

అరవై నిమిషాల మెయిలాలస్యాన్ని అర యుగంలా ఆరగించిన సుధాకర్ చేతబడ్డ రిజర్వేషన్‌షీటు ఈ వాస్తవాన్ని నిరూపిస్తూ తనకు పాయసమూ, అరటిపండూలాంటి సెకండ్ క్లాస్‌నే ప్రసాదించి యింకేం చేస్తావో చూస్తా నన్నట్టు విర్రవీగుతూంది.

మహోన్నతమైన మేడమీద అంతిమాం తస్తులో కాపురముంటాననుకున్న సుధాకర్‌కు మొదటి అంతస్తులోనే స్థిరనివాసమనే నిశ్చ యంతో ఒంట్లో రక్తప్రసారం ఆగిపోయే టంత పనయింది. ఆశించిన ఫస్టుక్లాసూ, వరించిన సెకండ్‌క్లాసూ తనను క్రమంగా భూగర్భంలోకి నెట్టివేసి దానిచుట్టూరా జీవితమనే ఓ బలమైన యినప ప్రహరీని నిర్మించి, దాని కుద్యోగమనే ఒకే ఒక మూసిన కత్తులగేటు నిర్మించి, దానినో బలమైన తాళ మనే నిరంకుశాధికారి రక్షణలో కట్టుదిట్టం చేశాయి.

బయటపడాలంటే రెండే రెండు సాధనాలు—తాళాన్ని భేదించడం, ప్రహరీని లంఘించడం. తాళాన్ని భేదించకలిగే ఉక్కుహస్తమేనా తనది కావాలి. ప్రహరీని లంఘించగలిగే లఘు గమనమేనా తనకబ్బాలి. రెండూ కాకుంటే అరుదైన ఓ ధర్మసూక్ష్మం, తన నవలీలగా బయటికెత్తి పారేసే ఓ కబంధహస్తమేనా తన నాదుకోవాలి.

'కంగ్రాచ్యులేషన్స్ మిస్టర్ సుధా'—పాణి పీడనంతో పరవశుడు కాలేక పోయాడు సుధా కర్.

'థాంక్యూ—ది సేమ్ విత్ యు'—అని మొక్కుబడి చెల్లించుకున్నాడు, చెయ్యి వదిలించు కుంటూ.

'నామాట కాకపోతే మా నాన్నగారి మాటేనా



*దేనినికోరి ప్రేమిస్తాడు, మానవుడు? ఎందుకు ప్రేమిస్తాడు? సమాధానాలు చెప్పగల ప్రశ్నలు కావివి. అయినా ప్రేమిస్తూనే ఉన్నాడు, మనిషి. చిక్కులు కొని తెచ్చుకొంటూనే ఉన్నాడు. ప్రేమించకుండా ఉండడం సాధ్యంకాదు, మరి!*

---

నమ్మాన్నవుకాదు. పద పోదాం.' ఔటగేట్‌లోంచి స్టేషన్ బయటికి దారి తీసింది మాలతి.

నావలు, ఓడలు కూడా నీటిమీదనే నడుస్తాయి. ఒడుదుడుకులు ఓడలోకంటే నావలో ప్రయాణాన్నే కోరుకుంటాయి. అందుకోవడంలో వైఫల్యాన్ని అరుదుగానే పొందుతూంటాయి. గమ్యంలో లక్ష్యం ఒకటేఅయినా ప్రయాణ విధానంలో సామ్యమే ఉంటుంది. సౌఖ్య పరిమితుల్లో మల్లు కొంచెం ఓడవైపే ప్రాలినా ఓ అక్కర వచ్చిందంటే ఓడకు నావ అయినట్టు, నావకు ఓడ కాదు....

మాలతి తన ప్రొఫెసర్ మాధవరావు కూతురు.

తమ ఇద్దరి చేతుల్లోనూ అనేక పుస్తకాలు తమ జీవితాల్ని ముడుర్చుకొన్నాయి. తమ ఇద్దరి చేతుల్లోనూ సుదూరమైన అంతరాలు కలిసికొన్నాయి. ఫలితం తామిద్దరికీ ఒకటే క్లాసు.

కనకనే ఆ క్లాసు తనకో విషమసమస్య.

అదే ఆమెపాలిటికో కైవల్యవయస్య.

ఇక సాగించాలి కాబోలు కలిసి ప్రయాణం.

ఏవి గణిస్తాయో మరి ఆ వేగాల ప్రమాణం.

ముందుకు కదిలాడు సుధాకర్. ఈ ఫలితాన్నింటి దగ్గరే ప్రొఫెసర్ చెప్పితే నమ్మలేక మాలతిని బలవంతంచేసి మెయిల్ దగ్గరికి తీసుకువచ్చాడు తను. ఆయనన్నట్టే అయింది.

అవును మరి. గరిటె చేతులో ఉంటే వడ్డించేందుకు తన ఇష్టమేగా? తన కూతురికంటె పైకి పోనివ్వడం ఇష్టంలేదు. అలాగే చేశాడు. అలాగే జరిగింది.

ఆరుమాసాల క్రితం తన ప్రొఫెసరన్న మాటలు 'తన భుజాన్ని తట్టాయి.....

'మా మాల తొకటే, నువ్వొకటే కాదోయ్

# ఆత్మవత్సర్వభూతాని

సుధాకర్! ఇన్నాళ్ళుగా నాతో మసుల్తూ ఈ సత్యాన్నింకా గ్రహించలేకపోయావంటే నాకు చాలా విచారం వేస్తోంది. ఎంతదూరమైనా మీ ఇద్దరూ ఇలా కలిసి మెలిసి పోవాల్సిందే. అదే నాకు కావాల్సింది.'

ప్రొఫెసర్ కళ్లల్లో ఉత్సాహకాంతులు మెరిశాయి.

మాలతి బుగ్గల్లో గులాబీలు విరిశాయి.

సుధాకర్ గుండెల్లో జలపాతాలు కురిశాయి.

ఎలా బయలుదేరిందీ కథ? ఎలా మారిందీ కూర్పు? ఎలాముగుస్తుందీతీర్పు? సుఖాంతమా! విషాదసుఖాంతమా!! లేక సుఖవిషాదా... ఇంక ఆలోచించలేకపోయాడు సుధాకర్.....

మౌనంగా వచ్చి కార్లో కూర్చున్నాడు.

మాలతి దృష్టి స్టీరింగ్‌మీదకంటే సుధాకర్ మనస్సులో పరిభ్రమించే ఊహల సుడిగుండాల వైపే ఎక్కువ ప్రసరిస్తోంది.

'వచ్చేటప్పుడుండే కులాసా వెళ్ళేప్పు డెడ నైందేమో అబ్బాయిగారికి?' స్టీరింగ్‌తోటే మాట్లాడుతూంది.

'అదేం లేదు మాలతీ! ఏదో సంతోషంలో మాటలు రావడం లేదంతే.'

ఆమె చిరునవ్వుకు పరేంగితజ్ఞత పుట్టువిద్య కాబోలు.

అనేకమైన మలుపుల తోటా టాలని ఆలోచనలూ తనను ముందుకు నెట్టుతున్నాయి..


ఈ నాటితో తన ఆశాపేటికలో మామయ్య చేత ఎన్నడో భద్రపరచబడ్డ ఫారిన్ చదువూ, వాసంతితో వివాహం నాశనమై పోయినట్టే. ఫస్ట్‌క్లాస్ రాలేదంటే మామయ్య యింక ఒక్కనాటికి తనముఖం చూడడు. కనక వాసంతి తనకు శాశ్వతంగా దూరం కావాల్సిందే. ఆమె ప్రయత్నించినా మామయ్య అలా జరగనివ్వడు. అవును, ఎవరుమాత్రం తన కూతురిని గర్భదరిద్రుడి కివ్వాలనుకుంటారు?

'మన ఉనికీ, స్థితీ గమనించుకుంటూ పట్నంలో నీ చదువు సాగించరా అబ్బాయీ...' తను ఆనర్సు చదువుకు విశాఖ వస్తూంటే స్టేషన్‌లో తనకు రైలెక్కిస్తూ తండ్రి ఉపదేశించిన రహస్యమంత్రమిది. కాకుంటే ఓ సామాన్యమైన బడిపంతులు కొడుకుగా అవతరించి తనకుఆనర్సు చదువు రాత ఉందని నమ్ముతూ తగుదునమ్మా అని బయలుదేరితే ఇదంతా ఆస్తికవాదంమీద అభిమానమా, నిరాశావాదం మీద జుగుప్సారోపణమా అనిపించిం దతని కప్పట్లో. ఇప్పటికీ ఆ సందేహం అతన్ని వదలి పోవడానికి మనస్కరించడం లేదు.


అయితే అలా బయలుదేరి వచ్చినప్పుడు ఎంతో స్పష్టంగానూ, ఆదర్శవంతంగానూ, సుదృఢ నిశ్చయంగానూ తా నేర్పరచుకున్న విశాఖవాస ప్రణాళిక కొన్ని భౌతిక పరిణామాలను పొందడాని కెవరు బాధ్యులు? తానా? తనకు మాలతి సాన్నిహిత్యాన్ని సమకూర్చిన పరస్పర విషయ జిజ్ఞాసా ప్రలోభమా? అందులో పరస్పర మనే మాట ఉండడం సుధాకర్‌కు ఎందుచేతనో నచ్చలేదు.

ఎంత వద్దనుకున్నా తన మాట వినకుండా కను వివరలనుంచి ఎలాగో అలా తప్పించుకుని మాలతివైపే ఉరుకుతున్నాయి తన చూపులు. ఆ బ్రేస్‌లెట్ కట్టింగ్స్ ఆమె మనస్సులో పూర్తిగా నిర్ధారించుకున్న కొన్ని నిశ్చయాలకు ప్రతిబింబాల్లా ఉన్నాయి. స్టీరింగ్‌లా ఆమె చూపులు

ఉబ్బసము
రొమ్ముపడిశము
జలుబు
అరికట్టు విధము
ఊపిరి బిగదీయుట, దగ్గు, శ్లేష్మము, గొంతు నొప్పి, ఉబ్బసము, రొమ్ము పడిశము, జలుబు మరియు తావజ్వరము మొదలగు వ్యాధులతో బాధపడు వేలకొలది రోగులు యిక వీటికి భయపడనవసరములేదు. అమెరికా దేశపు ఆధునిక ఔషధముతో శాస్త్రోక్తముగా తయారైన ఈమందు, గుండె, ముక్కు మొదలగు భాగములకు రక్తము ద్వారా వ్యాపించి శ్లేష్మమును హరించును. మీకు వెంటనే ఊపిరి బాగుగానాడును, దగ్గు శ్లేష్మము తగ్గి పసిబిడ్డవలె నిద్రింతగలరు. పూర్తిగా తృప్తి నిచ్చుటకు గ్యారంటీ యివ్వబడిన మెండకో (MENDACO)ను మీ కెమిస్టువద్ద కొనండి.

చాలాసవ్యకమైనవి


"సులేఖ"
యెరియు
"బ్రీఫ్‌మన్"
ఫౌంటెన్‌పెన్‌లు
PENMEN'S INDUSTRIAL SERVICES
BOMBAY - 67.

వివేచనగల వ్యాపారస్తులు...
KG

నాణ్యమైన జిప్‌ఫాజెనర్సు
మాత్రమే వాడుదురు. ఎందువల్లననగా....
★ కె. జి. బ్రాండ్ జిప్పర్స్ జపాన్‌లోని ప్రపంచ ప్రఖ్యాత వై. కె. కె. జిప్పర్ ఫ్యాక్టరీ సహకారము క్రింద తయారు చేయబడుతున్నవని వారికి తెలియును.
★ కె. జి. బ్రాండ్ జిప్పర్సు అత్యంత ఆధునికమైన హైస్పీడ్ ఆటోమెటిక్ మెషినులతో తయారు చేయబడినవి.
★ కె. జి. బ్రాండ్ జిప్పర్స్ మాత్రమే ఎగుమతిచేయబడుతున్న ఇదువల్ల అవి శ్రేష్టమైన విదేశీ తయారీ జిప్పర్స్‌కు సమానమైనవి.
కెన్ గ్యాన్ కం. (కలకత్తా) ప్రైవేట్ లి.,
4 రాబర్టురోడ్డు, కలకత్తా-28.
దక్షిణ ఇండియాకు ఏజంట్లు :
మెసర్స్ కె. ఆర్. అండ్ కో.,
16, స్ట్రింగర్ స్ట్రీట్, ఫస్ట్‌ఫ్లోర్, (లోన్‌స్క్వేర్,) మద్రాసు—1.
K.KG.11.TEL

అభిప్రాయాలు ఒకళ్ళకు లొంగి ఎలాపడితే అలా తిరగవు. ఒక్క రెండేండ్ల పరిచయమే తమ ఇద్దరినీ యింత సంకుచిత పరిధిలోనికి చేర్చి బంధించివేసినమాట తలుచుకుంటే తన కిప్ప టికీ ఆశ్చర్యం కలుగుతూనే ఉంటుంది.

అయితే ఈ పరిధిలో తనకేమీ కష్టం లేకపోయినా, పైపెచ్చు అశించని ఆనందాలు కొన్నింటిని అనుభవించేస్తూనే ఉన్నా అయా చితంగా, ఎందుకో అతని నిశ్చయాలు ఆ పరిధి కొక నిర్గమనమార్గాన్నన్వేషిస్తూనే ఉన్నాయి ఎప్పుడూ. అందుచేత మాలతి ఇంకా అనాఘ్రాత పుష్పం.

'మా లాడ్జికి వెడతాను మాలతీ?' తొంద రగా అనేశాడు.

'మా ఇంట్లో అంతకంటే సుఖంగానే ఉంటుంది!' సమాధానం.

కారు వేగంలో మార్పేమీ లేదు. క్రమంగా కె. జి. హెచ్. కూడా దాటింది.

'నే చెప్పినట్లే అయింది చూశావా? సెకండ్ క్లాస్ వస్తుందంటే నమ్మలేక పోయావు. అవును మరి. నేను యంత్రాన్ని' అని అడ్డంగా వేళ్ళు చూపుతూ హేళనచేస్తున్నట్లు మూడు ముఖాలతో మూడుస్వర చూపించి ముచ్చట లాడింది హాస్పిటలు టవర్‌క్లాక్.

రోజూ రాత్రి 3—30 కి పడుకునేటప్పుడీ మూడు ముఖాలకేసి చూసి తన రిజల్టును గురించి ఓసారి చర్చించుకుని నవ్వుకుని పడు కోవడం సుధాకర్ అలవాటు.

'మా నాన్నగారు మనకోసం నిరీక్షిస్తుంటారు మరి? తర్వాత నీ యిష్టం' అంది మాలతి తన ఇంటివేపు కారు పోనిస్తూ. సుధాకర్ సమాధానించాల్సిన అవసరం లేకపోయింది. మాలతి ఇంటిగేటు కారుకు స్వాగతమిచ్చింది ప్రొఫెసరు ముఖంగా.

'కంగ్రాచ్యులేషన్స్ బోత్ ఆఫ్ యు......' ముఖం అంతా నోరుచేసుకుని నవ్వుతూ సుధాకర్ మీద కలియబడ్డాడు ప్రొఫెసర్ మాధవరావు.

ఉక్కిరిబిక్కిరయ్యాడు సుధాకర్. అతని అవస్థకు మాలతి జాలిపడకుండా ఉండలేక పోయింది.

ముగ్గురికీ టేబుల్స్ ఏర్పాటయ్యాయి మేడమీద.

'వాట్ డు యు ప్రపోజ్ టు డు ఫర్‌దర్?' అన్నాడు మాధవరావు.

కూతుర్నే అడిగుంటా దనుకున్నాడు సుధాకర్. తల వంచుకుని కట్‌లెట్‌ను సాధి స్తున్నాడు. తండ్రీ కూతుళ్ళ ముఖాలు చూసు కున్నారోసారి.

'ఏం, ఇంకా తెగలేదా?' అంది మాలతి వచ్చే నవ్వు నాపుకుంటూ.

'ఏది?' సందేహం తీరక అడిగాడు సుధాకర్.

ఇంతలోనే అతని తెల్లని చెంప ఎర్రబడ్డా న్నంతో తృప్తితో చూసుకుంది అద్దంలోలా మాలతి. 'ఎంత అమాయకుడు!' అనుకుంది.

'మీ ఫర్‌దర్ ప్రోగ్రా మేమిటని నాన్నగా రడుగుతున్నారు!' వివరించింది.

'ఏముంది? వాంటెడ్ కాలమ్స్ తిరగెయ్యడం!' సాధారణంగా అనేశాడు.

'అదేమిటోయ్! రీసెర్చి కోర్సులో జాయినవు. స్కాలర్‌షిప్పుంటుందిగా?' అన్నాడు ప్రొఫెసర్ కనుబొమ్మలెగరేస్తూ. మాలతి టీ అందించిం దిద్దరికీ.

అవకాశాన్ని జారవిడుచుకోకూడ దను కున్నాడు సుధాకర్.

'ఈ సెకండ్‌క్లాస్ డిగ్రీకి సీటే అంత మాత్రంగా ఉంటే స్కాలర్‌షిప్‌కూడా ఎవ రిస్తారు?' కసిగా అనేశాడు. బ్రహ్మాండంగా గాయపరిచేశా ననుకున్నాడు.

ప్రొఫెసర్ కప్పు ఖాళీ అయింది, సుధాకర్ గుండెల్లో ధైర్యంలాగే; మాలతి మనస్సులో నిలకడలా కూడా.

'పోనీ రిజిస్ట్రారు కన్సెంటు చేయ్యి; యూని వర్సిటీ కాలేజీలోనే లెక్చరర్‌గా జాయినై రీసెర్చి వర్కుకూడా చూసుకుందువు గాని. ఆఁ, ఇవ్వాళ మీ ప్రోగ్రామ్ ఏమిటి?' అన్నీ కలిపి అనేశాడు గబగబా మాధవరావు.

దేవలోకంలో అమృతభాండం చిల్లుపడి ఉంటుంది...

ముందు బీచ్‌కి' అని సుధాకర్ ముఖం చూసింది మాలతి.

దేవత లెందుకు ప్రమత్తులయ్యారో అర్థం కావడం లేదు సుధాకర్‌కు. ఇదేమీ గమనించ కుండానే 'ఆల్‌రైట్, గుడ్‌లక్' అంటూ నిష్క్ర మించాడు ప్రొఫెసర్.

మంచుగడ్డ అగ్నికణంలాగూ, ప్రేమా లింగనం సర్పపరిష్వంగంలాగూ, ఆసవపానం విషభోజనంలాగూ అనుభవించే జీవితాలకు వేరే శత్రువులెవ్వరూ ఉండనక్కర లేదు. తమ శంకాతత్వమే తమకు శాశ్వత ప్రబలశత్రువు. కాకుంటే మూడేండ్ల శ్రమ ఫలితంగా నేడు తన ఉత్తమశ్రేణి ఫలితం తెలిసిందే! సాక్షాత్తూ వరప్రదాతలాంటి తన అవాంతర గురువు బ్రహ్మానందభరితుడై అమృతోపమానమైన ఆతిథ్యాన్నందించి ఆదరించాడే! దాదాపు చెలి లాంటి నెచ్చెలి తన కనుమరుగు కవికరం కోసం, అపర్ణలా కాకపోయినా, తపస్సు చేస్తూనే ఉందే! మరి యీత డెందుకు మునీశ్వరుడవడం!!

'అయ్యా, సుధాకర్‌గారూ, బయలుదేరండి. కారు రమ్మంటూంది.'' సుధాకర్ దేహయంత్రం ఆ కార్లో ముందు సీటు నలంకరించింది. కార బీచ్‌లో నడుస్తూంది....

ఈ వేళ తా వింటిదగ్గరే ఉంటేనా! తండ్రి పోరు పడలేక ఆయన ఆదుర్దాను సర్దడాని కిక్కడికి రాక తప్పింది కాదు. అక్కడికిమాత్రం పేపరు రాదూ! ఏదో పిచ్చి, దగ్గరుంటే ఏదో తృప్తి తలకెత్తబడుతుందని!

వాసంతి కూడా సరిగ్గా యీమాటే అంది. 'నీ రిజల్ట్సు తెలిసేనాడు నేన్నీతోనే ఉంటేనేం


పండిత
డి. గోపాలాచార్యులవారి
# అరుణ
స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు 17

## నారసింహ లేహ్యం
బంగారు చేరినది. మేహము, నిస్సాక నిస్సత్తువను హరించి వీర్యవృద్ధిని, బల మును, రక్తవృద్ధిని కలిగించును.
20 తు డబ్బీ రు. 3-8-0.

## రోజాపుష్ప లేహ్యము
అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచ నమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. డబ్బీ రు.1-4-0; పోస్టేజి రు.1-1-0. మా క్యాటలాగు, కాలెండరు ఉచితం. పి. సి. ఏ. అండ్‌కో, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

## ఆటోమాటిక్ 50 షాట్ల పిస్తోలు
(లైసెన్సు అక్కరలేదు)
50 షాట్లుగల ఆటోమాటిక్ రిపీటెడ్ నయల్ కలిగియున్నది. ఇది పెద్ద ధ్వని, రవ్వలు పుట్టించి అడవి జంతువులను బంది పోటుదార్లను బెదిరిపోయేట్లు చేస్తుంది. విరోధులు దాడి చేసినప్పుడు వగైరా సందర్భాలలో మీకు మేలైన సహకారి.


నటకులకు. సినిమా వేషధార్లకు ఉత్తమ మైనది, సైజు 9½"×4½" ధర
నం. 666 రు. 9/50, నం. 777 రు. 14/-, నం. 888 రు. 19/—, 200 షాట్లు ఉచితం. అదనపు షాట్లు నూటికి రు. 4/-లు. తోలుకేసు రు. 4/- వి. పి. పి. చార్జీలు రు. 2/- అదనం.
KUBER & CO., (APP)
P.O. Box 1268, Delhi-6.

# ఆత్మవత్సర్వభూతాని

బావా! చూద్దువుగాని, నా తమాషా. అప్పుడింకెంత తియ్యగా ఉంటానో మరి!' అని. ఈ పాటికి పోస్టుమన్ పెత్రిగాం గదికి తెచ్చి తిరిగి వెళ్లిపోయి ఉంటాడు. ఇంకేముంది? ఒక్క వారంరోజుల్లో బి. ఏ. రిజల్ట్సుకూడా వచ్చేస్తాయి. అప్పుడింక ఈ చుప్పనాతిస్థానంలో ఆ జానకికి పట్టాభిషేకం. చుప్పనాతి! అంతే.. అంతే... అక్షరాలా!

'నన్నుచూసి ఈర్ష్యపడుతున్నావా, సుధా!' ఉలిక్కిపడ్డాడు సుధాకర్. 'అంటే?' అన్నాడు తడబడుతూ.

'అహా! కంగారుపడకు... ఈమొక్కూడా సెకండ్‌క్లాస్ వచ్చేసిందేమో—అని ఏమన్నా కొంచెం....'

తేరుకున్నాడు సుధాకర్. 'నీ కితరుల హృదయాల్ని పదును పెట్టడమే ఓ విలాసం.' మేఘాలవైపు చూస్తూ అన్నాడు.

ఆ మాటలకు అర్థం ఏమైనప్పటికీ 'ఎంత బాగా అన్నాడు!' అనుకుని మురిసిపోయింది మాలతి. ఆ అనడంలోని చూపుల తీక్ష్ణతకు పరవశమైపోయింది మాలతి. అలా ఉపాలంభించడంలో అతనినుంచి వెలువడ్డ, అతనిలోని తనమీది మహోన్నతాభిప్రాయాన్ని కల్పించుకుని, గ్రహించుకుని, మనసారా పునఃపునః జపించుకుని మైమరిచిపోయింది మాలతి.

సుధాకర్ ఊహల్లో... తనకు ప్రొఫెసర్ వాగ్దానంచేసిన, యూనివర్సిటీలో లెక్చరరుగా పనిచేస్తూ, రీసెర్చివర్కుకూడా చేసుకోవచ్చుననే అవకాశాన్ని ఆచరణలో పెట్టుకుంటూ, అక్కడే పోస్టుగ్రాడ్యుయేట్‌కోర్సు ఉత్సాహంగా చదువుకుంటూన్న వాసంతితో తాను బీచి విహారం చేసే పర్వం నడుస్తూంది.....

పామ్ బీచ్‌లో కారాగింది, సుధాకర్ ఆలోచనలతో పాటే.

అరికాళ్ళు తడుస్తూంటే ఉల్లాసంగా మాలతి చకచకా నడుస్తూంది. పాంటు వలిగిపోతుందేమో అన్నట్లు మొహమాటంగా కదులుతున్నాయి సుధాకర్ కాళ్లు.

'ఇంక మన కే విచారమూ లేదు కదూ!' అప్రయత్నంగానే అంది మాలతి ఆనంద పారవశ్యంలో.

' నా సమస్యల సంఖ్యలో మార్పేమీ లేదు.'

'ఏం, నాన్నగారి మాటమీద యింకా నమ్మకం లేదా?'

'అవును. సత్య హరిశ్చంద్రులు....'

తెలివి తెచ్చుకుంటూంది మాలతి. 'మా నాన్నగా రేం ఆశాభంగం కలుగజేశారు?'

'ఏమీ లేదు. అన్నీ అనుకునే, చెప్పేస్తారు.'

ఆమెలో అహం బలపడుతూవుంది.

'నాక్కూడా సెకండ్‌క్లాస్ వచ్చిందనేగా నీ ఏడుపు? ఛీ! పాడుబుద్ధి!' ముఖం ప్రక్కకు త్రిప్పుకుంది.

'పొరబడుతున్నావు. నా అభిప్రాయం అది కాదు. మీ నాన్నగారి కొలమానాలు పాతబడ్డాయేమోనని....'

ఆమెలోని అహం గాయపడడం మొదలెట్టింది.

'మిస్టర్ సుధాకర్, ఇందాకటినుంచి చూస్తున్నాను—ఏమిటి నీ డొంకతిరుగుడు మాటలు? అనదల్చుకున్నదేదో సూటిగా అను. హాయిగా క్లాస్‌లో గెలుపొందాననే సంతోషం నాక్కూడా మిగలకుండా చేస్తున్నావు. ఎంతసేపిలా నా ఆనందాన్ని నిర్బంధంలో ఉంచను? మనకి వచ్చిన క్లాసులికి మనమే పూర్తి బాధ్యులం. ఇందులో మా నాన్నగారి ప్రమేయ మేమీ లేదు. అయినా నీకిందులో అసంతృప్తి కలగాల్సిన అవసరమేముంది? ఫస్ట్‌క్లాస్ ఆశించి ఉండవచ్చు అంతమాత్రానికే వచ్చితీరాలనెక్కడుంది? దానికి మా నాన్నగారే బాధ్యులనెందు కనుకోవాలి? అదీగాక యితరుల కెవరికీ లభించరాని యూనివర్సిటీలో లెక్చర రుద్యోగం, రీసెర్చి అవకాశం కూడా నీకు కల్పిస్తానన్న మా నాన్నగారిలో ఎలాంటి ఔదార్యమూ నీకు కనిపించలేదన్న మాట.....'

మాలతి పెదవులు కంపిస్తున్నాయి.

సుధాకర్ ముఖం స్విన్నమౌతూంది.

అతని శరీరం తిరిగి స్వాధీనంలోకి వస్తూంది. రోషప్రవాహానికి ఆనకట్ట కట్టకపోతే ఏమైనా కావచ్చు.

'అలా భుజాలు తడుముకుంటావేం, మాలతీ? ఇన్నాళ్ళ నాతో స్నేహం చేసినా నా మనస్సు నింకా ఎందుకు కనిపెట్టలేకపోతున్నావు? నీకు మెరిట్ క్లాస్ వస్తే నాకెందుకు విచారంగా ఉంటుంది? నువ్వు నాకేం అపకారం చేశావని నిన్ను ద్వేషించాలి?'

'లేకపోతే ఆ పుల్లవిరుపు మాట లేమిటి?' ఉక్రోషంగా అంది.

'నేనుమాత్ర మేమన్నాను? మీ నాన్నగారి నిర్ణయాలు పదును తగ్గాయన్నాను. అంతేగా! ఆ స్థానంలో నా దురదృష్టమే ఉండవచ్చు. ఫస్ట్ క్లాస్ కోరుకున్నవాణ్ణి కనక ఆ ఆశాభంగానికి


## ప్రిన్స్ పాకెట్ రేడియో

సిగరెట్ కేసుకన్న చిన్నసైజు, తక్కువ బరువు కలది. దీనిని తేలికగా మీ జేబులో పెట్టుకొనవచ్చును. మిక్కిలి ఖర్చు తక్కువది, ఎలెక్ట్రిసిటీగాని బ్యాటరీగాని లేకుండ పనిచేయించవచ్చును. మధురమైన మనోహరమైన, శబ్దాన్నిస్తుంది. స్థానికంగా ప్రపంచపు ప్రతి స్టేషనును పలుకుతుంది.



అనువైనది, అందమైన ధర రు. 30/—ప్రత్యేక నం. డి. 151—రు. 40/— వి. పి. పి. చార్జీలు రు. 3/50 అదనం. రేడియోకు తోలుకేసు రు. 5/—లు అదనం. లైసెన్సు ఫీ అదనం. త్వరగా సప్లయి కాబడుటకు రు. 10/— అడ్వాన్సుగ మనిఆర్డరు ద్వారా పంపండి. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో మాత్రమే.

KUBER & CO., (APR),
L.R. Market, P.O. Box 1268,
Delhi-6.





## పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదిన్నీ, నీ సరియైన చర్యను గురించిన్నీ నీవు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, అకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగు వానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు.—1—25 లకు మాత్రము వి. పి. గా పంపగలము వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయువిధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AW) Jullundur City

అమాత్రం విచారించడంకూడా నాలోని లోపమే నంటావా?' ఎదురు ప్రశ్న వేశాడు.

మంత్రం బాగానే పనిచేసింది.

'సెకండ్‌క్లాస్ డిగ్రీ తక్కువైందేమీకాదు. చిన్న పిల్లలా అంది.

'ఫస్ట్‌క్లాస్‌కంటే కూడానా?'

'చీకటిపడింది. పద పోదాం' అని కదిలింది మాలతి. బ్రతుకుజీవుడా-అని కార్లో అడుగు పెట్టాడు సుధాకర్.

ఏమిటీ మనిషితత్వం? రెండేండ్లుగా స్నేహం చేస్తూ ఎంత సన్నిహితంగా ఉంటూన్నా అందు తూనే అందనట్టుంటాడే? ఎన్నడూ ఏదో అర్థం కాని ఆవేదనతో బాధపడుతూన్నట్లు కన్పిస్తాడు.

అలా అని తనంటే యిష్టం లేదా! ఆలో చిస్తే ఆ తేడాకూడా ఉన్నట్టు తోచదు. అమృతం మీద ఆశలేని వాళ్లుంటారా? మరీ అసంపూర్ణ మనస్కత ఎందుకు? ఒకవేళ నిజంగానే తన తండ్రి యితన్ని అన్యాయం చేశాడా? సెకండ్ క్లాస్‌కూడా రాదనుకున్న తనకు సెకండ్‌క్లాస్‌నే నిర్దింపచేసిన తండ్రి ఇతనికెందు కపకారం చేస్తాడు? అయినా అతనితో స్నేహం చెయ్యడం తండ్రికి నచ్చదా? ఆయనెప్పుడూ తనకు పూర్తి స్వాతంత్ర్యాన్నిస్తూనే ఉన్నాడు.

అయితే యితని హృదయంలో మరెవరి కయినా యిదివరకే స్థానం నియమితమై ఉందా? గుండెలు కొట్టుకోసాగాయి మాలతికి. ఛ, అలా అయితే ఇంత నిర్మలంగా ఎలా మసల గలుగుతాడు? ఎంతకూ తనకీతని తత్వం అంతు చిక్కడం లేదు. ఈవేళనుంచే ఇతనిలో ఈ తత్వం బాగా స్ఫుటంగా కన్పిస్తూంది. రిజల్ట్సు వచ్చాక మరింత బలపడింది.

ఒక వేళ ఉద్యోగం కోసమేమో! క్రమంగా తనమనస్సులో ఒక్కొక్కదీపమే వెలుగు తున్నట్లనిపించింది. ఎప్పుడో ఓసారి తనతో సుధాకర్ తన ఇంటి పరిస్థితులను గూర్చి క్లుప్తంగా ముచ్చటించినట్లు గుర్తుకొస్తూంది. అద్దైనా ఆవేళ ఆ ఉత్తరం అతను తమఇంటిలో ఉండగా అక్కడికే వచ్చి ఉండడం వల్లనే. ఇలాంటి విషయాల్లో అతను బయటపడ్డ సన్నివేశ మతనితో పరిచయం నాటినుంచి నేటిదాకా కూడా ఆ ఒక్కటే. ఈ ఆలోచన ఆమెలోని పొగమంచుని మటుమాయం చేసింది.

మళ్లీ ఓ మబ్బు కమ్ముకుంటూంది.


మరి, నాన్నగారతనికి ఉద్యోగమూ, రీసెర్చీ కూడా కల్పిస్తామన్నారే? ఈమాట వతడూ విన్నాడు. నమ్మలేక పోతున్నాడా? మళ్లీ నాన్న గారితో గట్టిగా చెప్పాలి సంగతి.

దృఢనిశ్చయం చేసుకుంది మాలతి.

కారు యాంత్రికంగా కాక ప్రాణం పోసుకుని ప్రొఫెసర్ ఇంటికి చేరుకుంది.

ముగ్గురూ కలసి భోజనం చేశారు.

'అప్పాయింట్‌మెంట్ గురించి రిజిస్ట్రారుతో మాట్లాడేవోయ్ సుధాకర్! ప్రామిస్ చేశాడు.



దక్షిణేశ్వరాలయం (కలకత్తా) ఫోటో—ఆర్. ఉదయభాస్కర్ (వెలగతోడు)

రేపే నువ్వు అప్లైచెయ్యి. రీసెర్చికికూడా అప్లికేషను పెట్టు' అన్నాడు ప్రొఫెసర్.

'అలాగే సార్! జీవితమంతా కృతజ్ఞుణ్ణి.' నేలవంకచూస్తూ అన్నాడు సుధాకర్.

'అందాకా ఎందుకోయ్? అమ్మాయీ, సుధా కర్ యివ్వాళ ఇక్కడే ఉంటాడు. డాబామీద బెడ్స్ అరేంజిచెయ్యించు, పైకెళ్ళి' అని మాలతిని పైకి పంపించాడు.

'ఇంతకుముందే మీరు విశ్వసించుకున్నది కనక నేనింక కల్పించుకున్నా ఫరవాలేదను కుంటాను. అయినా నా అభిప్రాయం చెప్తు న్నాను, అవకాశం కలిగింది కనుక. మా మాలతికి నిన్ను వివాహం చేసుకోవాలనున్నట్టుంది. నీ అభిప్రాయంకూడా చెపితే మీ తల్లిదండ్రులతో నేను మాట్లాడుతాను' అన్నాడు సూటిగా.

మిన్నువిరిగి మీదపడ్డట్టు ఐందిసుధాకర్‌కు. ఇంత త్వరగానే ఇలాంటి పరిస్థితి వస్తుందనుకో లేదు. ఏదో సమాధానం చెప్పి తీరాల్సిందే. లేకుంటే ఈయన మనస్థితి ఎలా ఉంటుందో?

'క్షమించండి సార్. ఇక్కడికే నాకోసం మీరు చాలా శ్రమ తీసుకొన్నారు. బహుశా నా స్థితిగతులు మీకు తెలిసుండవు. ఆమె అభి రుచికి నేను నచ్చిన వాణ్నైతే కావచ్చు కాని, తమతో తులతూగే అంతస్తువాణ్ణి కావా లంటే మధ్యలో నేను చాలా జన్మల్ని సోపానాలుగా ఉపయోగించుకోవాలినుంటుంది.'

'ఈ వెర్రి సమాధానాలు ఆతకవోయ్ సుధా!' మధ్యలోనే అందుకున్నాడు ప్రొఫెసర్. 'ఇక్క డికి రెండేండ్లుగా మీ ఇద్దరి స్నేహాన్ని చూస్తూ కూడా ఆమాత్రం గ్రహించలేకుండా ఉన్నా నంటావా? నువ్వలాంటి సంకోచాలేమీ పెట్టుకోకు. అందుకేగా కావాలని ప్రయ త్నించి నీకప్పాయింట్‌మెంట్ వేయిస్తున్నాను. మరో నాలుగేండ్లు కళ్లు మూసుకున్నావంటే యిక్కడే రీడర్‌గా ప్రమోటవుతావు. నా ఒక్క గానొక్క కూతురు మాలతి హృదయంలో చోటు వెదుక్కున్న నీజీవితంలో ఇలాంటి సౌఖ్యాలు చాలా తక్కువ మోతాదువయ్యా! మీనమేషాల్లెక్కిస్తూ కాలయాపన చెయ్యక ఏదో సంగతి ఆలోచించి చెప్పు. మా మాలతి ఇష్టపడుతూంది. ఆమె సంతోషమే నాసంతో షం. ఇతరమైన అభ్యంతరాల్లేకపోతే వెంటనే అంగీకరిస్తే ఆనందిస్తాం! అయినా మళ్ళీ ఓ అవకాశమిస్తున్నాను. ఆలోచించుకో. రా, పైకి వెడదాం.'

సదారోగ్య శీలురకు వెంటనే నిద్రపడుతుంది.

మాధవరావుగారు శయనిస్తూనే నిద్రిం చారు. మాలతి సుధాకర్ ఎవరిపక్కలపై వారు శయనించారు.

అప్పటి వాతావరణానికి మౌనమే ఉచితం అని మాట్లాడాలని ఉన్నా మాట్లాడకనే పడు కుంది మాలతి నిద్రపట్టకపోయినా...

అదే పదివేలనుకుని నిద్రనటిస్తున్నాడు సుధాకర్. అయినా అతడు మౌన సంభాషణ చేస్తూనే ఉన్నాడు.'మన ఉనికీ,స్థితి' అన్న నాటి తండ్రిమాటలేతనెప్పుడూభయపెడుతున్నాయి. ఏదో తప్పుచేస్తున్నవాడిలా బాధపడుతున్నాడు. తాను ఏదో చదువుకొని డిగ్రీపుచ్చుకుని వెడదా మని వచ్చాడు. అందుకే వాసంతి కూడా తన రాకకు అంగీకరించింది. ఇప్పుడేం జరిగింది? ప్రొఫెసరేగా తనకు ఫస్టియర్‌లో ఫస్టుమార్కు రావడం చూచి మాలతినికూడా తనతో కలిసి చదువుకోనియ్యమన్నాడు. అవును మరి, ఆమె అప్పుడు 'ఏ వరేజి స్టూడెంటే! ఎంత ముక్త సంగుడుగానే ఉందామన్నా, ఎంతజాగ్రత్తగా మాట్లాడదామన్నా, ఆ ప్రవర్తనలూ, ఆ సంభా షణలూ—ఎలాగో లాగు ఆమె కిష్టమయ్యేవిగానే పర్యవసించాయి. తనే ఆమెనుకాదని ఆ సహ పఠనానికి భరతవాక్యమెప్పుడో పాడెయ్యాల్సింది.

(తరువాయి 50వ పేజీలో)



వ్యాతుకన్య
ఫోటో — 'భరద్వాజ' (మద్రాసు-18)

# ఆత్మవత్సర్వభూతాని

( 25 వ పేజీ తరువాయి)

అలా అయితే మరి తన భవిష్యత్తు?

ఏమైనా సరే, అదృష్టమెలా ఉంటే అలా జరుగుతుందని ఎందుకు అలా చెయ్యలేదు. తనకు తెలీకుండానే మాలతిపై తనకిష్టం కలుగుతుందా!

కొంతవరకు నిజమేనేమో!

ఏమైనా మాలతి తననే తప్ప మరొకరిని వరించని మాట నిశ్చయం. మరి వాసంతి!

ఆమెకూడా మాలతిస్థితికేమీ తీసిపోదే, ఒక్కడిగ్రీలోతప్ప? ఆ డిగ్రీ విషయమై తనకంత పట్టుదలా లేదు. అదీగాక, అన్నీ సవ్యంగా జరిగితే మరో రెండేండ్లలో వాసంతికీ ఈ డిగ్రీ రాకపోదు.

అయితే మరి, తనెందుకామెను వాంఛిస్తున్నాడు?

తన మేనమామ కూతురు గనుక.

మాలతికంటే వెయ్యిరెట్లు చూడ ముచ్చటగా ఉంటుంది కనకాను.

ఇంతేనా! ! ఆమె తనకు చిన్నప్పటినుంచీ సహచారిణి. మరి తన చదువంతా బి. ఏ. దాకా మామయ్య ఇంట్లోనేగా?

తనంటే వాసంతికూడా ప్రాణం ఇస్తుంది. అందులోనూ మాలతికి తీసిపోదు. ఇప్పుడెవరిని కాదనాలి?

ఏమైనా మాలతి, మాధవరావులంటే ఒకందుకు ఒళ్లుమండుతుంది.

మాలతి తనను వాంఛిస్తూంది కనకనేగాని లేకపోతే మాధవరావు తననెందుకింత అభిమానిస్తాడు? ఈయనదృష్టి పడకపోతే తనకు ఫస్ట్‌క్లాస్ తప్పకుండా వచ్చితీరేది. తన కూతురు కంటేఎక్కువ క్లాసివ్వడం ఇష్టం లేక తనను కూడా క్రిందికి లాగేశాడు. తండ్రిగుణాలు కూతురికి రాకేమవుతాయి? ఆ అపరాధ తత్వమే యుండాకా మాలతిచేత బీచ్‌లో అలా మాట్లాడించింది. ఏమైనా దీనికి ఒడబడకూడదు. మరి ఉద్యోగం?

సమాధానం లేదు.

వాసంతి?

అసలింతకూ వాసంతివి తనకిస్తానన్న పూర్వాభిప్రాయాన్ని మామయ్య ఎప్పుడూ తేల్చలేదే! ఆయన దృష్టంతా తన ఫస్ట్‌క్లాస్‌మీదే ఉండె. ఆ సంగతి తేల్చేశాడు కూడాను, తన ఉజ్వల భవిష్యత్తు కదే అరుణోదయ మని. అది కాస్తా యిలా నాశనమైపోయింది.

అందులో అత్తయ్యది మరీ అర్థంకాని తత్వం.

అలాంటి తేడాయే వస్తే వాసంతికి తల్లిదండ్రుల దగ్గర ఆపాటి చనువుండదా!

మాలతిని చేసుకోనని చెప్తే ఉద్యోగం నాశనం.

మాలతి కాకుండా ఉద్యోగం కావాలి. ఎంత ప్రయత్నించినా తనమనస్సు మాలతి వైపు పోవడం లేదు.

ఉద్యోగ ప్రలోభం లేకపోతే మరో ఆలోచన లేకుండా వెళ్లిపోయిఉండేవాడే! ఉద్యోగానికీ, మాలతికీ జంటకుదిరేటప్పటికి అతనిమనస్సు మాలతిలేని ఉద్యోగాన్నే కోరుకుంటూంది.

ఎలా ఈ సమస్య పరిష్కరించుకోవాలో అర్థం కావడం లేదు. ఏమైనా వాసంతి సంగతి తేలేదాకా ఏ నిర్ణయంచేసుకోవడం మంచిది కాదు.

ఎలాగూ మాధవరావుగారుఆలోచించుకుందుకు అవకాశమిచ్చారు కనక ఓ వారంలో తిరిగి వస్తానని చెప్పి యింటికి వెళ్లివస్తే అన్ని సమస్యలూ తేలిపోతాయి.

గడియారం ఒకటి కొట్టింది.

సుధాకర్‌కు నిద్రపట్టింది.

మరునాడు మెయిల్‌కే బయలుదేరాడు సుధాకర్ గుంటూరుకు.

గుంటూరు వెడతానని బయలుదేరడంలో గల సుధాకర్ అంతర్యమేమిటో ఆ తండ్రీ కూతుళ్ల కర్థం కాలేదు. తండ్రితో సమాలోచించడానికి వెళ్లుంటాడని సర్దుకున్నాడు మాధవరావు.

మాలతికి సర్దుబాటు పచ్చి పచ్చిగా అనిపించింది.

ఆమెదల్లా ఒక్కటే సందేహం తీరకుండా మిగిలిపోయింది. 'తనలో ఏం లోపముందని సుధాకర్ తనంటే నిర్లక్ష్యంగా ఉంటున్నాడు' అన్నది.

తనందగాడైతే కావచ్చు. తెలివితేటలుంటే ఉండవచ్చు.

తాను మాత్రం ఎందులో తక్కువ?

తను చాలా అందంగా ఉంటుందనీ, తన కళ్లల్లో మంచి ఆకర్షణ ఉందనీ అతనే అన్నాడు, అనేకసారులు.

అసలు తనే అతని కంత లోకువఇచ్చింది. అతని ఆకర్షణకు, చమత్కార సంభాషణలకు మురిసిపోయి, వివశకావడంవల్లనేగా తనాతని కంత తేలికైపోయింది!

వెళ్లనీ. ఎక్కడికి వెడతాడు?

తిరిగి తిరిగి మళ్ళీ ఇక్కడికే వస్తాడు.

ఏమైనా తనహృదయంలో మరొకరికి స్థానం లేదు. ఎప్పటికైనా అతన్నే వివాహమాడాలి. తనతో రెండేండ్లు మసిలి, తన అభిరుచులెరిగి, తనకంటె ఎక్కువ చదువు, సంస్కారము ఒకవిధంగా రూపమూ కలిశాయనుకుంటున్న సుధాకర్‌కే తన క్కాల్లేనప్పుడు, తనకు ఇతరులు మాత్రం ఎలానచ్చుతారు?

తెల్లవారగట్ల 3—30 గంటలకు గుంటూరులో మేనమామగారింటికి చేరుకున్నాడు

సుధాకర్.

'ఎక్కణ్ణించిరా, ఇంతరాత్రివేళ వచ్చావు?' అన్నాడు మామయ్య.

'వైజాగ్ నుంచి' క్లుప్తంగా సమాధాన మిచ్చాడు.

మళ్ళీ కాఫీలదగ్గర కదిలింది సంభాషణ.

తనక్లాసుసంగతీ, తనకు రాబోయే ఉద్యోగం సంగతీ అన్నీ గ్రుచ్చి చెప్పాడు సుధాకర్, మామయ్యకు, మాలతి సంగతి మాత్రం రానీయకుండా జాగ్రత్త పడుతూ.

తన సెకండ్‌క్లాస్ రిజల్ట్సు విన్న మామయ్య ముఖంలో కొంచెం రంగు మారిన విషయం సుధాకర్ కనిపెట్టక పోలేదు.

వాసంతి ముఖం నిర్వికారంగా ఎందుకుందో?

అయినా తనశాయశక్తులా ప్రయత్నించాడు.

తన ఉద్యోగం వర్షాకాలంనాటి పూల మొక్కలా నానాటికీ ద్విగుణీకృత వేగంతో పెరిగి పోతుందనీ, కొన్నాళ్లకది అమాంతంగా ఫలవృక్షంగా మారిపోతుందనీ, ఇంకా కొన్నాళ్ల కది వటవృక్షంగా ఊడలు దింపేస్తుందనీ ఇలా యథాశక్తిని మామయ్యను నమ్మించ డానికి ప్రయత్నించాడు. ఎందుకైనా మంచి దని ఆ ఉద్యోగంలోనే క్రమంగా కొద్దిరోజుల్లోనే విదేశాలకు వెళ్లే అవకాశం కూడా వచ్చేస్తుందన్నాడు లోపల బెదురు ఉన్నా.

అయితే మేనల్లుడు బి. కాం. ఆనర్స్ పాసైతే ఫస్ట్‌క్లాసులో ప్యాసైతే విదేశాలకు పంపించి ప్రయోజకుణ్ణిచేస్తే తన వ్యాపారంలో సహాయంగా ఉంటూ అన్నిటికీ అవుతాడు. కూతుర్నిచ్చి పెళ్లిచేసినా నష్టం లేదు, అనే మేనమామ దూరదృష్టిలోని ప్రాత ఆశాసౌధాల కివి మంద మారుతాలుగానే నిల్చి పోతాయో, ఝుంఝూ మారుతాలుగా పరిణమిస్తాయో తేల్చుకోలేకపోయాడు సుధాకర్.

'సరే. ఇంకా మీవూరెళ్లి మీనాన్నని చూళ్లేదులా ఉంది!' అని కదిలాడు మేనమామ. దీనర్థమేమిటో మరి?

అయితే మధ్యాహ్నం వాసంతి చెప్పిన మాటలే తనకు బాగా ఆశాజనకాలుగా ఉన్నాయి.

'బావా, మనం మరి వైజాగ్ ఎప్పుడు వెళ్లడం?' అంటూ తనను నిద్రలేపింది వాసంతి మధ్యాహ్నం.

'ఎందుకు?' సందేహంగా అడిగాడు సుధాకర్.

'నీ ఉద్యోగం, 'నా ఎం. ఏ.'

'నీ బి. ఏ. అయివచ్చే నేవిటి?'

'ఇదేం, బావా? ఫస్ట్‌క్లాస్‌లో ప్యాసైయ్యాను' అంటూ పేపరందించింది.

'ఏదీ? కంగ్రాచ్యులేషన్సు, వెరిగుడ్.' చెయ్యి కాస్త గట్టిగానే నొక్కాడు.

'అమ్మయ్యో! ఉండు కాఫీ తెస్తా.' మేడదిగి వెళ్లిపోయింది.

'కాఫీ కంటే తియ్యగాలేవూ నీమాటలు? నమ్మమంటావా!' అన్నాడు సుధాకర్, కాఫీలో పంచదార కావాలని సూచిస్తూ.

'ఏం ఫరవాలేదయ్యా! నాన్న నాయిష్టానికి వ్యతిరేకంగా ఏదీ చెయ్యడు.' కొంచెం పంచదార కలిపింది, సుధాకర్ కాఫీలో.

'ఇంత పేదవాడికి నిన్నిచ్చి మీనాన్న మన నిక్కడే కాపుర ముండమంటాడా?'

'నీ కేవిటయ్యా, యూనివర్సిటీ ప్రొఫెసర్ వైపోతున్నావుగ!'

'అమ్మో! ఎంతాశా! !'

తండ్రితో అన్ని సంగతులూ మాట్లాడాడు సుధాకర్. బ్రహ్మానందభరితు డయ్యా డాయన. గ్రీష్మంలో కుంభవృష్టి కురిసినట్టయిందితనికీ వార్త.

అటు కొడుక్కు యూనివర్సిటీలో ఉద్యోగం. ఇటు లక్షాధికారితో వియ్యం.

మొదటినుంచీ దృఢకాయుడు కనుక చాలా సేపు విందుగా ఆనందించగలిగాడు.

వెంటనే ప్రొఫెసర్‌పేర ఉత్తరం వ్రాశాడు, సుధాకర్, తన అప్లికేషన్సు పంపిస్తూ, రీసెర్చికి వస్తాననీ, ఉద్యోగం కావాలనీను.

మేనమామతో తండ్రి మాట్లాడతా నన్నాడు.

మహాపర్వతాన్ని క్రిందికి దించుకున్నట్టుంది సుధాకర్‌కు.

ఒక్క దెబ్బకు రెండు పిట్టలు. యూనివర్సిటీ ఉద్యోగం. లక్షాధికారి కూతురూ. తా వలచిన రంభా, తన చిరకాల వాంఛిత ఫల సిద్ధిలాంటి వాసంతితో పరిణయం.

ఈలోగా వారం రోజులు ముళ్లమీద ఉన్నట్టుంది సుధాకర్‌కు. ప్రొఫెసర్‌వద్దనుంచి ఉత్తరం వస్తుందని ఏరోజు కా రోజే ఎదురు చూస్తున్నాడు. పోనీ కాలక్షేపానికి గుంటూరు వెళ్లివద్దామంటే బెట్టుపోతుందని తండ్రి కదల నియ్యడం లేదు.

అలాగే పదిరోజులు గడిచాయి.

అటు విశాఖనుంచికాని ఇటు గుంటూరు నుంచి కాని ఏకబురూ లేదు.

యూనివర్సిటీ తెరిచేశారు.

ఇంక ఉండబట్టలేక ఆ రోజు మెయిల్‌కు బయలుదేరాడు వైజాగ్‌కు. ఇన్నాళ్ళైనా తన సంగతే పట్టిందికాదన్న మాట అటు వాసంతికి గాని, ఇటు మామయ్యకుగాని?

ఎంత చులకన?

తనకుగా కావాలని తేలితే ఇలాగే ఉంటుంది.

చూడాలి,ఏమవుతారో ఈ తండ్రీ కూతుళ్ళు?

ఏమైనా ఉద్యోగం వస్తేనేగాని ఇంక గుంటూరు వెళ్లకూడదు —అనుకుని సుధాకర్ బెజవాడవచ్చి మెయిల్ ఎక్కాడు.

వైజాగ్‌లో దిగుతూనే సరాసరి ప్రొఫెసర్ ఇంటికి వెళ్లాడు సుధాకర్.

సూర్యుడు పశ్చిమానికి దిగుతున్నాడేమో, ఆ ఎండలు సూటిగా మేడమీదికి పడుతూ పచ్చటి ప్రొఫెసర్‌మూర్తిని మరింత పచ్చగా చేస్తున్నాయి. పడక కుర్చీలో పేపరు చూసుకుంటూ ఎండనైనా లెక్కచెయ్యని ఏకాగ్రతతో ఉన్నాడాయన.

స్క్రీన్ తట్టాడు తను వచ్చినట్టు సూచిస్తూ సుధాకర్.

'యస్?' అన్నాడాయన ముఖం త్రిప్పకుండానే.

'గుడ్ యీవినింగ్ సార్' అన్నాడు సుధాకర్.

'ఓ—ఎప్పుడు రావడం? కులాసా?' అన్నాడు మళ్ళీ పేపరు వైపుచూస్తూ ప్రొఫెసర్.

సుధాకర్ ఎప్పుడూ ప్రొఫెసర్‌ను ఈవైఖరిలో చూడలేదు.

పత్రికమీద మనస్సు కేంద్రీకరించాడేమో అనుకొన్నాడు.

'ఇప్పుడే వచ్చాను సార్ మెయిల్‌కి. మాల తెక్కడ?'

'యూనివర్సిటీ కెళ్లింది.'

'అలాగా? పైనుంటాను సార్.' సమాధానం కోసం చూడకుండానే గబగబా మేడమీదికి వెళ్లిపోయాడు సుధాకర్.



తథాగతుడు

(నాగార్జున కొండ శిల్పం)


ఫోటో—ఎమ్. కృష్ణకుమార్ (సాగర్)

మరో పావుగంటలో నౌకరు కాఫీ తెచ్చాడు. కాఫీతోబాటు రెండు కవరులుకూడా తన చేతిలో పెట్టాడు ప్రొఫెస రిమ్మన్నారని.

అప్పుడే ఆర్డర్సు పడిపోయాయన్నమాట! ఎంతమంచివాడు ప్రొఫెసర్, అనుకుంటూ కవరు విప్పాడు.

'డియర్ సుధా!

సాహసించి ఉత్తరం వ్రాస్తున్నందుకు మన్నించు. మా నాన్నగారు నీకు యూనివర్సిటీ లెక్చరర్‌గానూ, రీసెర్చిస్కాలర్‌గానూ ఆర్డర్సు వేయించి నీకు పోస్టుచెయ్యమని నా కిచ్చారు. అయితే ఆయన నీ అడ్రసు కాగిత మెక్కడ పెట్టారో కన్పించలేదు. ఇద్దరంకూడా నీ



జ్యోతిర్మందిరం ( అడయార్—మద్రాసు ) ఫొటో—ఆర్. పి. అపుల్ (మద్రాసు-10)

# ఆత్మవత్సర్వభూతాని

ఉత్తరంకోసం చాలా వెతికాం. అందుచేత నీ అడ్రసు తెలీక రెండ్రోజులు నీ కివి పంపడం ఆలస్యమైంది. అయితే నా ఆవేదన కనుక్కున్నాడో అన్నట్టు మా నౌకరు నీ పరుపు క్రింద దొరికిం దంటూ నీ డైరీ తెచ్చిచ్చాడు. దానిమీద ఉన్న ఎడ్రెస్ ప్రకారం ఈ ఆర్డర్లు నీ గుంటూరు విలాసానికి పంపుతున్నాను. త్వరగా వచ్చి ఇక్కడి ఉద్యోగంతోబాటు నా శాశ్వత జీవితానందాన్ని కూడా స్వీకరిస్తావని విశ్వసిస్తూ—నీ మాలతి.'

కవరు మీద ఎడ్రసు చూశాడు. తన మామకేరాఫ్‌లో ఉంది ముచ్చెమటల్లు పోశాయి.

ఇదిక్కడికెందుకు వచ్చింది?

రెండో కవరు తీశాడు. అది తన ప్రొఫెసర్ పేరఉంది. తనమామయ్య దస్తూరీ.

''గుంటూరు...

పూజ్యులైన ప్రొఫెసర్ మాధవరావుగారికి.

మీరు సుధాకర్‌కి శ్రమతీసుకొని యూనివర్సిటీలో ఉద్యోగం వేయించినందుకు చాలా కృతజ్ఞులం. అయితే అనవసర శ్రమ పడ్డారనే మా బాధ. అతడసలు ఉద్యోగానికి సుముఖుడుగా లేడే? ఏదో మీరు చెప్పారు. బాగుండదని అతడు అప్లికేషను పెట్టితే పెట్టి ఉండవచ్చు.

కాని అత డింతలోనే గుంటూరు వదలి అక్కడి ఉద్యోగం కోసం, మీ మాలతి కోసం ఆశపడి వచ్చేటంత దీనస్థితిలో లేడు.

అసలు సంగతి వినండి. మా వాసంతిని లాగే మీ మాలతినిగూడా మాయచేద్దామను కుని ఉంటాడు. చదువుకున్నవాళ్ళు మీరు. తొందరపడి ఆమె జీవితాన్ని పాడుచెయ్యకండి. ఆడపిల్లల తండ్రులం. కొంచెం జాగ్రత్తగా ఉండటం మంచిది. అనుభవించిన వాణ్ణి కనుక చెబుతున్నాను. మా అమ్మాయి కతడు వ్రాసిన ప్రేమలేఖల ఫొటోల విందులో పంపిస్తున్నాను, నామాట మీద మీకు నమ్మకం కలగడానికి. అనవసర శ్రమ, మీ మనస్సుకి ఆవేదన కలిగించినందుకు అన్యథా భావించకండి. మీరుపంపిన అప్పాయింట్‌మెంట్ ఆర్డర్లు, మీ అమ్మాయి ఉత్తరం దీనితో పంపేస్తున్నాను. మీ మాలతి సుఖం కోసం ఇలా సాహసించాల్సి వచ్చింది. అపార్థం చేసుకోకండి. ఈ ఉత్తరాలు ఫొటోలు చూచి వెంటనే మా పరువుకోసం తిప్పి పంపించెయ్యండి. మీ హితైషి.

.......''

ఎంత మోసంచేశాడు మామయ్య! తన నోటిముందు కూటిని పడగొడతాడా?

తనకు ఫస్ట్‌క్లాస్ లేనికారణంచేతనూ, మాలతి తన కూతురికి అడ్డంగా నిల్చిందన్న కారణంచేతనూ, ఈ ఉద్యోగం వల్ల తన చెప్పు చేతుల్లో ఉండడన్న కారణంగానూ, అహంకారమూ, స్వార్థమూ ఏకమై అతనిచేత ఇలా చేయించాయన్నమాట! అంటే అన్నింటికీ నీళ్లు వదలుకో వలసిందేనా? ఎంత అన్యాయం! !

ఆడ పిల్లల తండ్రులం, జాగ్రత్తగా ఉండాలిట!

అత్తయ్యతో ఆవేళ అతడు గుసగుస లాడుతూంటేనే సందేహించాడు తాను.

ఛీ! చివరికి తనగతి యిలా మారింది!

ఏమనుకున్నాడు, ఏం జరిగింది? మనసారా తనను ప్రేమించిన మాలతి తనకు దూరమైంది. ఈ ఉత్తరం చూచిన మామయ్యకు పూర్తిగా మనసువిరిగి ఇలా వ్రాసేశాడు. తనను పూర్తిగా నాశనం చేసేశాడు—ఎన్ని ఆశాభంగాలు!

ఫస్ట్‌క్లాస్ రాలేదనే కుళ్లిచస్తూంటే, కూడుకూడాలేకుండా పోయింది!

ఇటు తనను కోరినదీ, అటు తాను కోరినదీ కూడాదక్కకుండా తాను ఏకాకిగా మిగిలి పోయాడు.

ఎంత ఆశించాడో అంత ఆశాభంగం అయింది.

ఆవేళే అనుకున్నాడు, ఇతనికేదో దురుద్దేశ ముందని.

వాసంతికూడా కావాలనే అలా చెప్పిఉంటుంది.

కాదు, మామయ్య అలా చెప్పి ఉంటాడు, మనస్సు కనుక్కొందుకు.

కప్పులో కాఫీ అలాగే చల్లారిపోయింది, తనమనస్సులోని ఆశల్లాగే.

అసలింతకూ ఆవేధపడ్డారీ చేసిందితండా.

దురదృష్ట జాతకుడికి అష్టైశ్వర్యాలూ అబ్బుమంటే ఎలా జరుగుతుంది? దైవం మాత్రం ఇష్టపడతాడా!!!!

కిటికీలోంచి వీచే చల్లగాలులతనికి మరింత తాపాన్ని కలిగిస్తున్నాయి.

అవును, ఇందులో వాళ్ల తప్పేముంది?

ఇదంతా తనస్వార్థం కోసం తానుచేసుకున్న నాశనమే.

ఇటు ఉద్యోగం కోసం మాలతితో యధార్థం చెప్పలేకపోయాడు. అటు వాసంతి కోసం అక్కడా నిజం చెప్పలేదు.

ఇద్దరినీ మోసగించి ఇటు ఉద్యోగం, అటు వాసంతినీ దక్కించుకుందామని గొంతెమ్మ కోరిక కోరుకున్నాడు. అమాయకురాలైన మాలతిని నాశనం చేద్దామనుకున్నాడు.

ప్రొఫెసర్ని, సాక్షాత్తు మేనమామను మోసగించి బుట్టలో పెడదామనుకున్నాడు. కాని, ఇద్దరిచేతా తానే వంచింపబడ్డాడు. తనలాగే వాళ్ళూ ఆలోచించారు.

ఇంతలో కుర్రవాడు వచ్చాడు.

'ప్రొఫెసరెక్కడికో వెడుతున్నారు సార్.. అమ్మగారి దగ్గరనుంచి యీ చీటి వచ్చింది. తమకి అయ్యగారు చూపమన్నారు' అని చీటి యిచ్చాడు.

''మాలతి—బి. కాం (ఆనర్సు), లెక్చరర్ అండ్ రీసెర్చిస్కాలర్...

డియర్ ఫాదర్! సెలక్టులో ఫస్ట్‌షోకి రెండు టికెట్లు బుక్‌చేశాను. దయచేసి థియేటర్ దగ్గరికి రండి.

—మాలతి.''

'అయితే అమ్మాయిగారు ఇప్పుడు దారన్న మాట!'

'యూనివర్సిటీలో ఉద్యోగమైనప్పటినుంచీ యిక్కడికి రావడం లేదండి. హాస్టలులోనే ఉంటున్నారు. అయ్యగారే రోజూవెళ్లి చూస్తున్నారు. ఒకవారం రోజుల క్రితం పెద్దజబ్బు చేసి బతకరనుకున్నామండి. ఆ తర్వాత ఎలాగో బతికారు. అయినా ఇంకా పిట్లువస్తూండేవండి మొన్నటిదాకా!'

అంతా అయిపోయింది! అంతా స్వార్థపరులు.

ఇటు మేనమామ, అటు ప్రొఫెసర్—తనలాగే స్వార్థపరులు!

తనకోసం తను నాటకమాడినట్లే తమకోసం వాళ్ళూ ఆడారు. అంతా తనలాగే. అంతా తనలాగే......

ఇదే ప్రపంచం! తనకు ఇంక ఇక్కడ చోటు లేదు. పోవాలి. తనతో పాటే తనస్వార్థమూ పోవాలి. నిస్స్వార్థులున్నచోటికే పోవాలి.

పోయేముందు తనమేనమామను కడిగేసి కసితీర్చుకుని మరీ పోవాలి! ! అతడేదీని కంతకు కారణం. అక్కడికి అంతా ముగిసినట్లే.

గబగబా స్టేషనకువచ్చి సిద్ధంగా ఉన్న మద్రాస్‌ప్యాసింజెర్ ఎక్కేశాడు.

తనకు ఆపాదమస్తకమూ అగ్నిలో ఉంచి నట్టుంది.

తానొక అగ్నిగోళంలో ప్రయాణం చేస్తు

# బాలప్రభ

## ప్రకృతి సౌందర్యం

బాలబాలికలారా,

**పట్టణాలలో** నివసించేవారికి ప్రకృతితో సంబంధమేమీ ఉండదు. పట్టణాలలో జనసమ్మర్దం అధికం. ఎక్కడ చూచినా ఇళ్ళు ఎక్కడో అరుదుగా కాని చెట్లు చేమలు కనుపించవు. పట్టణాలలో నివసించే వారికి వ్యవధికూడా తక్కువగా ఉంటుంది. ఉదయం హడావిడిగా పనులకు పోయి సాయంకాలం ఆలస్యంగా ఇళ్ళకు తిరిగివచ్చేవారు పలువురు. ఇలాంటి వారికి ప్రకృతి సౌందర్యం అనుభవించడం మాట అలా ఉంచి ఊహించడానికి అయినా అవకాశం అంతగా ఉండదు.

పట్టణాలలో నివసించే బాలబాలికల స్థితి ఈ విధంగా అధ్వాన్నంగా ఉంటుంది.

ప్రకృతిని పరిశీలించడంవల్ల కలిగే ఆనందం ఇంతింతనరానిది. ప్రతి చిన్న మొక్క, ప్రతి పక్షి, పశువు మనకు చెప్పేది ఎంతో ఉంటుంది. ప్రకృతి నియమాలననుసరించి ప్రాణికోటి జీవించే విధం చిత్రమైనది. దానిని పరిశీలించడంవల్ల తెలుసుకొనగలిగినది కూడా చాలా ఉన్నది.

అంతేకాదు. కొండలు, లోయలు ఉన్న ప్రదేశాలలో మేఘాలు క్రమ్మడం, వర్షం కురవడం చూడ ముచ్చటైన దృశ్యాలు. నల్లని మేఘాలు క్రమ్మిన సమయంలో రైలుబళ్ళలో, ఇతర విధాలుగా కొండలలో ప్రయాణం చేయడం ఆనందదాయకమైనది. వర్షం పడడంతో కొండలలో ఉన్న చిన్న చిన్న సెలయేళ్ళు చేరి కాలువలుగా, చిన్న నదులుగా రూపొందుతవి. ఈలాంటి దృశ్యాలు చూచితే గంగ, బ్రహ్మపుత్ర, గోదావరి, కృష్ణ మున్నగు మహానదులు ఏ విధంగా ఏర్పడినది అవగతం అవుతుంది. పచ్చటి పొలాలను దర్శించితే వ్యవసాయంలో కష్టసుఖాలు అర్థం అవుతవి. కాయకష్టంతో శ్రమించి పంటలు పండించి మనకు ఏడాది పొడవునా తిండి గింజలు అందచేసే రైతులు దర్శనమిస్తారు. వారిని తెలుసుకొనవచ్చు.

పశులు, మృగాలు, క్రిమి కీటకాదులలో ఉన్న వైవిధ్యం, వైశిష్ట్యం అర్థం చేసుకొనవచ్చు. పిచ్చుకలు మున్నగునవి గూళ్ళు కట్టుకొనడం మనకు తెలుసు. ఆ గూళ్ళు కట్టుకొనడానికి అవి పడే శ్రమ, ప్రదర్శించే ఓరిమి, నేర్పు చూచి మనం నేర్చుకొనవలసినది ఎంతైనా ఉన్నది. అలాగే పశుపక్ష్యాదుల ఆహార పద్ధతులు, అవి చేసే శబ్దాలు పరిశీలించదగినవి.

ప్రకృతి సౌందర్యం అనుభవించడానికి, తెలుసుకొనడానికి ఉద్దేశించినవే విజ్ఞాన యాత్రలు; మనం చేసే ప్రయాణాలూను. ఈ విధమైన యాత్రలవల్ల ఆనందం, తృప్తి, మనశ్శాంతికూడా చేకూరుతవి. మనసు వికసిస్తుంది.

ముఖ్యంగా పట్టణాలలో నివసించే బాల బాలికలు ఈలాంటి అవకాశాలను సాధ్యమైనంత మేరకు వినియోగించుకొని, తద్ద్వారా ప్రయోజనం పొందడం మంచిది. — 'జయశ్రీ' ★

---

వ్వట్నుంది.

గుంటూరు వెళ్ళేటప్పటికి మధ్యాహ్నం మూడైంది.

ఎంత వేగంగా వెళ్ళాడో అంత ఆశాభంగం ఎదురైంది. మేనమామ తనతండ్రి దగ్గరికే వెళ్ళాడు. ఇంట్లోంచి ఎవ్వరూ బయటకేనా రాలేదు.

దుర్మార్గుడు! ఈ కథంతా అప్పుడే ఆయనకు ఫిర్యాదుచెయ్యడానికి, ఆయన మనస్సులో కూడా అగ్నిగుండాన్ని రగుల్కొల్పడానికి అక్కడికూడావెళ్ళాడన్నమాట! అక్కడికే వెళ్ళి తేల్చాలి.

తన ఇంటికి వెళ్ళేటప్పటికి కనుచీకటి పడుతూంది.

గుమ్మంలోనే కూర్చున్నాడు మేనమామ!

తనను చూచి పళ్ళన్నీ కనిపించేటట్టు వెకిలిగా నవ్వుతున్నాడు!! ఒళ్ళు కంపరమెత్తిపోయింది! !

విసురుగా వెళ్ళి చెయ్యిచాచి బలంకొద్దీ లాగిన చేతిని ఎవరో గట్టిగా కదలకుండా పట్టుకున్నారు.

'ఏమిట్రా, యీ దుడుకుతనం? పెద్దలతో యిలాగేనా ప్రవర్తించడం? నీ ప్రయోజకత్వానికి తోడు పౌరుషంకూడానా? ఛీ— వెధవపుట్టుక! సాక్షాత్తు మేనమామమీద చెయ్యెత్తుతావా?' పళ్ళుకొరుకుతున్నాడు తండ్రి.

'ఫరవాలేదులే, బావా! అటుకోపం ఇటు తిరుగుతుంది. కానీవయ్యా! ఇంతకోపిష్టివి మా వాసంతినేం సుఖపెడతావు!! అట్టే చీకాకుపడక లోపలికి నడు. మీనాన్నకు పొద్దున్నే తాంబూలాలిచ్చేశాను. రేపొద్దున్నే బయులుదేరాలి. విశ్రాంతి తీసుకో. ఆవేశపడుతున్నావు. కనుకచెబుతున్నా....

అటు నా కడుపూ, ఇటు చెల్లెలి కొడుకూ. ఇద్దరూ నాకు సమానమే. నే వ్రాసిన అబద్ధం మాత్రం ఏముంది ? మా వాసంతి నువ్వు యిష్టపడ్డ సంగతేగా!

ఉద్యోగం కోసం విచారించకు.

పాస్‌పోర్టు తెప్పించా. పెళ్ళికాగానే వెడుదువుగాని పై చదువుకి....' అని విసురుగా లోపలికి వెళ్ళాడాయన. ★